నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
12 ఫిబ్రవరి 2025
పేజీలు 8




# థౌజండ్ వాలా..

# సెంట్రల్ బ్యాంకులో కొలువుల మేళా

**మీరు డిగ్రీ ఉత్తీర్ణులై జాబ్ కోసం చూస్తున్నారా? బ్యాంకింగ్ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారా? అయితే ఇటీవల విడుదలైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సీబీఐ) క్రెడిట్ ఆఫీసర్ నోటిఫికేషన్ మీ కోసమే. ఆ వివరాలు సంక్షిప్తంగా...**



**మొత్తం ఖాళీలు:** 1000
**పోస్టులు:** క్రెడిట్ ఆఫీసర్ (గ్రేడ్/స్కేల్–1 జూనియర్ మేనేజ్‌మెంట్– జేఎంజీఎస్)
వీటిలో ఎస్సీ–150, ఎస్టీ–75, ఓబీసీ–270, ఈడబ్ల్యూఎస్–100, జనరల్–405 ఖాళీలు ఉన్నాయి.
**పేస్కేల్:** రూ. 48,480–85,920/-

### ఎవరు అర్హులు ?

- గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కనీసం 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2024, నవంబర్ 30 నాటికి 20–30 ఏండ్ల మధ్య ఉండాలి.
- **నోట్:** ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

### ఎంపిక విధానం

- ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది.
- పరీక్ష 150 మార్కులకు నిర్వహిస్తారు.
- పరీక్షలో ఇంగ్లిష్ లాంగ్వేజ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్ (బ్యాంకింగ్ ఇండస్ట్రీకి సంబంధించి) నుంచి 30 ప్రశ్నల చొప్పున 120 ప్రశ్నలు ఉంటాయి. మార్కులు 120.
- ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే డిస్క్రిప్టివ్) నుంచి 2 ప్రశ్నలు ఇస్తారు. వీటికి 30 మార్కులు.
- పరీక్ష కాలవ్యవధి 120 నిమిషాలు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం లేదు.

**నోట్:** ఆన్‌లైన్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారిని ఇంటర్వ్యూకు పిలుస్తారు.

### ఇంటర్వ్యూ

- ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయిస్తారు

**తుది ఎంపిక**

- ఆన్‌లైన్ ఎగ్జామ్, పర్సనల్ ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా చేస్తారు.
- తుది ఎంపిక తర్వాత అభ్యర్థులు తొమ్మిది నెలల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (పీజీడీబీఎఫ్) కోర్సు, మూడు నెలల ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుంది.
- అభ్యర్థులు ఐఐబీఎఫ్ నుంచి డీబీఎఫ్/ జేఏఐఐబీ కోర్సు పూర్తి చేయాలి.

ఈ కోర్సు పూర్తి చేయడానికి రూ. 3–4 లక్షల వరకు ఫీజు చెల్లించాలి. ఫీజును ఎడ్యుకేషనల్ లోన్ లేదా సొంతంగానైనా చెల్లించవచ్చు. ఐదేండ్లు బ్యాంక్ ఆఫీసర్ జాబ్ పూర్తి చేసిన వారికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తిగా చెల్లిస్తుంది.

- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, వరంగల్

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 20
- **వెబ్‌సైట్:** https://centralbankofindia.co.in

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ